షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 4 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# పంచాయతీతో పాటే మున్సిపల్



- ఈ నెల 26న ముగియనున్న మున్సిపాలిటీల టర్మ్
- కొత్తగా 12 మున్సిపాలిటీలు 2 కార్పొరేషన్ల ఏర్పాటు
- డివిజన్ల ఓటర్ల లిస్టుపై అధికారుల కసరత్తు
- శివారు పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం

హైదరాబాద్

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలతో పాటు. లేదంటే కొద్ది రోజుల గ్యాప్తో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల 26తో మున్సిపాలిటీల టర్మ్ ముగియనుంది. సంక్రాంతి పండుగ తర్వాత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసి ఈ నెల చివరివారం నుంచి ఫిబ్రవరి మొదటి వారంలోగా మూడుదశల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. కులగణన వివరాలు ఇప్పటికే బీసీ డెడికేషన్ కమిషన్ కు చేరడంతో త్వరలోనే సర్కారుకు రిపోర్టు ఇవ్వనుంది. దాని ప్రకారం బీసీ రిజర్వేషన్ల పై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలు కానుంది. పంచాయతీల పదవీకాలం గతేడాది ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై - మిగతా3లో



# అలా చేస్తే కఠిన చర్యలు..

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాస్ వార్నింగ్
- రోడ్డు రవాణా , ఆర్టీసీ, భవనాలు రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ పాయింట్లను గుర్తించి తొలగిస్తాం
- రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ ఒక ముగ్గరికి అవగాహన కల్పించాలి

హైదరాబాద్

రోడ్డు నిబంధనలు ఉల్లగించిన వారి లైసెన్స్‌లు రద్దు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. రోడ్డు రవాణా , ఆర్టీసీ, భవనాలు రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ పాయింట్లను గుర్తించి తొలగిస్తామని చెప్పారు. ఈ నెల 7 వ తేదీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీతో భేటీ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రోడ్డు భద్రతపై చర్చిస్తామని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పై అవేర్నెస్ కల్పిస్తామని అన్నారు. భాగ్యనగరంలో అనేక జంక్షన్‌లు వస్తున్నాయని.. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ ఒక ముగ్గరికి అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందరికీ నూతన సంవత్సర - మిగతా3లో

# నరకాన్ని తలపిస్తున్న మదనా పురం మండలంలోని పల్లెల రహదారులు

**వాహనదారులకు ప్రజలకు తప్పని ఇక్కట్లు**

**ఓవైపు కంప చెట్లు %-% మరోవైపు గుంతల రోడ్లు**

**భయం భయంగా ప్రయాణం**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 03** పల్లెలే రాష్ట్ర ప్రగతికి, దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు అంటారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పల్లెల్లో నే ఉండాలని గొప్ప గొప్ప నేతలు కలలు కన్నప్ప టికీ అవి కలలుగానే నిలిచిపోయాయి.

కంప్యూటర్ యుగంలో మనిషి పోటీ పడి మేధాశక్తిని పెంపొంది అంతరిక్షంలో అడుగుపెడుతున్న ఈ రోజుల్లో పల్లెలకు రవాణా సౌకర్యం లేక మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా మదనా పురం మండలంలోని పలు గ్రామాల్లో పాలకులు, అధికారులు రవాణా సౌకర్యం పై శ్రద్ధ చూపకపోవడంతో రహదారులు అధ్వానంగా మారాయి. కానీ ప్రభుత్వం గ్రామీణ రోడ్ల విషయం గాలికొదిలేసిందనే మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పల్లెల్లో కనిపిస్తున్న రహదారులే అందుకు నిదర్శనం.రెండు నిమిషాలు ప్రయాణం కూడా సాఫీగా సాగని పరిస్థితి ఉందని అంటున్నారు.అడుగేస్తే మడుగు అనే అంతలా పరిస్థితి ఉంది.అక్కడ రోడ్డు ఉందా అనిపించే దారులు మండలంలో లెక్కలేనన్ని ఉన్నాయని తెలిపారు .రోడ్డు నిర్మాణం, మరమ్మతుల పై పాలకులు ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయి. ఒకవైపు కంకర తేలిన రోడ్లు,మరోవైపు గుంతలమయమైన రోడ్లు, ఇంకో వైపు బురద రోడ్లు... మండలంలో ఏ దారిలో వెళ్లినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. రహదారులు ప్రమాదకరం గా మారాయి. రోడ్లపై నుంచి ప్రజా ప్రతినిధులు,అధికారులు వెళ్తున్నా వాటి మరమ్మతుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి వేళ వాహనాల పై వెళ్లాలంటే భయమేస్తోందని వాహనదారులు చెబుతున్నారు.ఎన్నోసార్లు కింద పడి గాయాలయ్యాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలలకు,కళాశాలలకు గ్రామీణ విద్యార్థులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ దారుల్లో కొంతదూరం వెళితే ఒళ్లు గుల్ల అవుతోందిని, కాస్త ఆదమరచినా గోతుల్లో పడి కాళ్లు,చేతులు విరుగుతున్నాయని చెప్తున్నారు. ఇక గర్భిణులు ఆస్పత్రులకు వెళ్లాలంటే ఏ క్షణం ఏం జరుగుతుం దోనని భయపడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు

**పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు**

మండలంలో గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉన్నా, పాలకులు,అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.ఎన్నికల సమయంలో నాయకులు ఓట్ల కోసం ఈ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీలు గుప్పించినా,ఎన్నికల అనం తరం పట్టించుకోవడం లేదని అంటున్నారు.గ్రామీణ రోడ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా మారింది. వర్షాకాలంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పల్లె సీమలంటే.. పచ్చని చెట్లు, చల్లని గాలులు....ఇవన్నీ ఒకప్పటి మాటలు.మరి ఇప్పుడో... పల్లెకు వెళ్లే రోడ్లపై అడుగడుగునా గుంతలు.. వాటిపై వెళ్తే విరిగే నడుములు... పట్టపగలు వెళ్లాలంటేనే చుక్కలు కనిపించే పరిస్థితులు కొన్నేళ్లుగా కనీస నిర్వహణ లేక,మరమ్మతులకు నోచుకోక,గుంతలనైనా పూడ్చక పోవడంతో రోడ్లన్నీ అత్యంత ప్రమాదకరం గా,భయానకంగా మారాయి. వర్షం పడితే ఇక పరిస్థితి అగమ్యమే.ఈ రోడ్లమీద వెళ్లే ఆటోలు,ఇతర వాహనాలు.. అతి తక్కువ సమయంలోనే దెబ్బతింటుండటంతో... వాళ్లకు వచ్చే ఆదాయంలో ఎక్కువ మొత్తం మరమ్మతులకే పోతోందని ఆవేదన చెందుతున్నారు





పల్లెల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల్ని తరలించాలన్నా, సాగు కు అవసరమైన ఎరువులు వంటివి తెచ్చుకోవాలన్నా... ఈ అధ్వానపు రోడ్ల మూలంగా ఖర్చు తడిసి మోపెడవుతోంది .గ్రామాల అభివృద్ధికి రహదారులు మూల స్తంభం గా ఉంటాయని అంటారు.ఒక వైపు గుంతల రోడ్డును కమ్మేసిన కంప చెట్లు తో వాహన దారులను హడలెత్తిస్తున్నాయి.కంప చెట్లు కండ్లకు, ముఖానికి తగిలి గాయాలు అవుతున్నాయని ఆవేదన వ్యకం చేస్తున్నారు. పత్రికల్లో నెలకొకసారి రోడ్ల గురించి కథనాలు వస్తున్నా పాలకుల అధికారుల స్పందన లేదని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వా లు, పాలకులు మారినా గ్రామాలకు వెళ్లే రోడ్ల స్థితిగతులు మాత్రం మారడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని వేడుకుంటున్నారు.

## రాబోయే ఐదేళ్లలో కాలుష్య రహిత నగరంగా

# ఢిల్లీని తీర్చిదిద్దుతాం

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- కాలుష్యాన్ని తగ్గించేందుకు పలు చర్యలు తీసుకోవడంతో పాటు ఢిల్లీలో బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ కార్లను రెండుసార్లు నిషేధించారు
- వాయు కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌లతో ఢిల్లీ ఇబ్బందులపడుతుంది

## జిల్లాల పర్యటనకు

# టీపీసీసీ చీఫ్



- ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు పర్యటన
- స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిశానిర్దేశం చేయనున్నారు.
- బీసీల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు
- పదేళ్లు బీసీలను అణగదొక్కి అగ్రవర్ణాలకే అంకితమయ్యారు

# నేను కూడా శీష్ మహల్ కట్టగలను




- కావాలంటే అద్దాలమేడ కట్టుకునేవాడిని..
- ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు
- గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసింది
- అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారు
- ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోంది

## అడ్డ గూడూరులో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 03:** అడ్డ గూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజం కోసం నిరంతరం పాటు పడిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీ సమాజానికి నిరంతరం కృషి చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, గూడెపు పాండు, సైదులు, బీరప్ప, సురేష్, అనిల్, దామోదర్, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం-సింగల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 03:** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం లాంటిదని అడ్డ గూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. అడ్డ గూడూరు మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు మంజూరైన అరువై వేల రూపాయల సిఎం ఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు అంబటి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బుషిపాక చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓర్సు పురుషోత్తం, తునికేసి వెంకట్ రెడ్డి, గుడాల మాధవరెడ్డి, ముస్కు కృష్ణారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, లోడంగి మల్లయ్య, బిసు యాదయ్య, అంబటి సోమయ్య, కాటి నవీన్ మాగి వెంకన్న, బుషిపాక రవి, ఓర్సు కృష్ణ, నిమ్మన గోటి ప్రభు, మొర్రి మేకల కొండయ్య, ఓర్సు బుచ్చయ్య, ఓర్సు ఎల్లయ్య, శ్యామల సైదులు చుక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 03:** హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు సావిత్రి బాయ్ పూలే ఫోటోను పూల మాలతో సత్కారం చేసి, పూలే ను ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలు విద్యార్థి దశ నుండే ధైర్యంగా ఉండి, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నం చేసి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఈ సందర్భముగా తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో కళాశాల మహిళా అధ్యాపకులు సుగుణ రేణుకా, శైలజ, సుహాసిని,రజిత,రజనీ,జ్యోతి, వనమాల, అధ్యాపకులు ,విద్యార్థిని-విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాసుల భాస్కర్ బియ్యం అందజేత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 3:** ఆలేరు పట్టణం 7 వ వార్డుకు చెందిన పాము భాగ్య ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్ఫూర్తితో బియ్యం అందజేశామని కాసుల భాస్కర్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ మెరుగు శ్రీధర్ చింతకింది రేణుక వేణుగోపాల్ శ్రీను యాదగిరి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా

# సావిత్రి భాయ్ పూలే 194 వ జయంతి ఉత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 03** అవమానాలను అక్షరాలు గా మలిచి పీడిత తాడిత బ్రతుకుల్లో వెలుగులు ప్రసాదించిన మహా తల్లి భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన చదువు తల్లి సావిత్రి భాయ్ పూలే 194 వ జయంతి ఉత్సవ వేడుకలు హుజురాబాద్ పట్టణంలో సావిత్రి భాయ్ పూలే జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీను-రాధిక మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టి అట్రాసిటీ ఆఫ్ కన్వీనర్ తిప్పారపు సంపత్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఎండి ఖలీద్ హుస్సేన్ హనుమాన్ టెంపుల్ చైర్మెన్ కొలిపాక శంకర్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్ మేకల తిరుపతి సొల్లు బాబు ఖాజీపేట శ్రీనివాస్ చందుపట్ల జనార్ధన్ యూత్ నాయకులు చల్లూరి రాహుల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడి దొడ్డి రాజు వేల్పుల రత్నం వేల్పుల ప్రభాకర్ ఈశ్వర్ రెడ్డి ఎండి అలీం ఎండి జలీల్ యేముల పుష్పలత ఎండి అఫ్సర్ ఎండి తౌసీఫ్ రియాజ్ బండారి సదానందం శేఖర్ యువజన నాయకులు మేకల రాజు కుమార్ గోస్కుల నాగమణి -మధుకర్ జమదగ్ని తుమ్మనపల్లి కుమార్ వెంకట్ ఇల్లందుల రమేష్ నడిగోటి రమేష్ సందీప్ చందు బండ నవీన్ రేవంత్ సొల్లు సునిత తో పాటు పూలే అంబేద్కర్ వాదులు మహిళ ఉపాధ్యాయురాల్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ లో

# పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేస్తాం

. బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 03** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని, పూలే దంపతుల త్యాగాల ఫలితంగా నే ఈ దేశ స్థితిగతులు మారాయని, పేద వారికి చదువు నిషేధించబడ్డ సమయంలో మొట్ట మొదటి సారిగా పీడిత కులాల్లో చదువుకున్న నాయకుడు మహాత్మ జ్యోతిబా పూలే అని వారు చదువు కోవడమే కాదు తన భార్య సావిత్రి బాయి ని కూడా చదివించాడని ఆ ఇద్దరి త్యాగాల ఫలమే ఈనాటి విద్యావ్యవస్థ అభివృద్ధికి కారణమైందని,పేద వర్గాలకు విద్య అందిందని అన్నారు. వచ్చే సంవత్సరం కల్లా హుజురాబాద్ లో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని హుజురాబాద్ లో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకులు కాలం గడుపుతున్నారని అన్నారు.

ఇది బహుజన ప్రజలకు అవమానకరమని, ఈ ప్రాంతానికి చెందిన అగ్రవర్ణాల నాయకుల విగ్రహాలు అడగక ముందే ఏర్పాటు చేశారని కానీ పూలే విగ్రహ ఏర్పాటు కోసం 8 సంవత్సరాలు గడుస్తున్నా ముందడుగు పడలేదని అన్నారు.బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిలుక మారి శ్రీనివాస్ కుడికాల భాస్కర్, ఇప్ప కాయల సాగర్ (ఈవీఎస్), ఇప్పలపల్లి నరేష్, నవీన్, తాడూరి మల్లేష్, కందుకూరి భాస్కరా చారి,వేముల రమేష్,కట్ల రవీందర్,పత్తిపాక భావన బుష ి ,పెరమండ్ల కోటేశ్వర్ ,బోయిన సంపత్ రావుల రాజేష్, చితురాల శ్రావణ్, పోలే సాయి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలంలో ఇంకో ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్డీవో కు వినతి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 03:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలం లోని కొన్ని గ్రామాలను కలుపుతూ మరో కొత్త మండలం ఏర్పాటు చేయాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు నాయకులు శుక్రవారం రోజున మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. మల్లాపూర్ మండలం భౌగోళికంగా జనాభా పరంగా చాలా పెద్దగా ఉంటుంది కావున పరిపాలన సౌలభ్యం కోసం గతంలో ఉన్న పంచాయతీ సమితి స్థానంలో మండలాలు ఏర్పాటు చేశారని కానీ మండల వ్యవస్థ వచ్చాక కూడా మల్లాపూర్ అతిపెద్ద మండలంగా ఉందని దీని వల్ల కొన్ని గ్రామాల ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని మరో మండలం ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజోజు సదానందాచారి, బక్కూరి చింతామణి, తోర్తి పోచయ్య, పోతు శేఖర్, కొత్తపల్లి రాజేందర్, ఇట్టెడి శంకర్, జెడి ముత్యం, చెక్కపల్లి కిషన్ గౌడ్, అశోక్, గున్నల శ్రీనివాస్, కలాలి ధర్మరాజు లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో

# సావిత్రీబాయి సేవలు ఆదర్శం

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 03 :** భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పు కోసం సావిత్రి బాయి పూలే సేవలు అందరికీ ఆదర్శమని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని సమాజంలో అణిచివేతకు గురైన వారికి న్యాయం అందించేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని విద్య పట్ల,లింగ వివక్ష,కుల అసమానతల పై ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థినులు ఖచ్చితంగా చదువుకోవాలని సూచించారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రంగనాయక స్వామి ఆలయంలో ఘనంగా దీపోత్సవం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని శ్రీ లక్ష్మీ సమేత గోదా రంగనాయక స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం ఘనంగా దీపోత్సవాన్ని నిర్వహించారు. మహిళలు దీపాలను వెలిగించి పాశురాలను చదివారు. హరే రామ హరే కృష్ణ జై శ్రీమన్నారాయణ నామాలను పలుకుతూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ధనుర్మాసంలో రంగనాయక స్వామిని దర్శించుకుంటే భక్తుల కోరికలు నెరవేరడం తో పాటు శుభాలు జరుగుతాయని భక్తుల విశ్వాసం. దేవాలయ అర్చకులు రాజు శేషగిరి పూజలు ఘనంగా నిర్వహించి భక్తులను తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 03:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు ఆలేరు శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక వెంకటరమణ ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి ఆలేరు నగర కార్యదర్శి కట్కమోజు దీపక్ చారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. మహిళా విద్య కోసం శ్రమించిన సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేశారని చెప్పారు. మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి ఈ తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ విఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజు అధ్యాపకురాలు నాళం సునంద ఎబివిపి పూర్వ కార్యకర్త మైదం భాస్కర్ పడకండి చంద్రశేఖర్ జె లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధీర మహిళా మణి సావిత్రీ బాయి పూలే

**విద్యావేత్త బండి రాజుల శంకర్**




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 3:** ధీర మహిళా మణి, భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే అని ఎస్ఆర్ కెవి ప్రధానాచార్య విద్యావేత్త బండి రాజుల శంకర్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల మరియు సామాజిక సమరసత వేదిక సంయుక్తంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నో చీత్కారాలను అవమానాలను ఎదుర్కొని 19 వ శతాబ్దంలోనే స్త్రీ విద్య కోసం పాటు పడిన ధీర మహిళా మణి అని మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించిన మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే చెప్పారు. ప్రముఖ సంఘ సంస్కర్త అయిన తన భర్త జ్యోతిబా పూలే వద్ద ఇంట్లోనే చదువు నేర్చుకొని ఉపాధ్యాయ శిక్షణ పొంది మహిళా పాఠశాలలను స్థాపించిన భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని అని శంకర్ తెలిపారు. తన భర్తతో పాటు "సత్య శోధక్ సమాజ్" సంస్థ ద్వారా సమాజంలోని సతీ సహగమనం వంటి దురాచారాలకు మూఢాచారలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపారని పేర్కొన్నారు. తాను స్వయంగా "మహిళా సేవాదళ్" అనే సంస్థ ద్వారా స్త్రీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. 1897లో ప్రబలిన "ప్లేగు వ్యాధి" బాధితులకు సేవలు చేస్తూ అదే వ్యాధి సోకి ఆమె మార్చి 10 1897లో సావిత్రీబాయి పూలే మరణించడం బాధాకరమన్నారు. భారతీయ మహిళా లోకానికి ఆమె దిక్సూచి అనడంలో సందేహం లేదని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్ ఆచార్యులు జూకంటి సిద్ధులు నారగోని భీమేశ్ బొడ్డ రమేశ్ మహదేవుని కృష్ణమూర్తి గుగ్గిళ్ళ జయమ్మ మాడి శెట్టి వాణిశ్రీ కడారి పరమేశ్వరి కాయితి అన్నపూర్ణ అంబాల ప్రసన్న లక్ష్మి అప్పాల స్వరూప మైల బోయిన పావని ఆత్మకూరి దీపిక యెనగందుల కవిత యానాల సరస్వతి వంగపల్లి శ్వేత పిడిశెట్టి భవాని ఎం కృష్ణమూర్తి వేముల భవాని హేమలత మౌనిక విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## జీడిమెట్ల పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం - ఎగిసిపడిన మంటలు పొగలతో స్థానికుల భయాందోళన





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 03:** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని దూల పల్లిలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ కెమికల్ గోదాం లో భారీగా మంటలు ఎగిసి పడ్డాయి. ఈ క్రమంలో దట్టమైన పొగలు వ్యాపించగా స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలు అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో దూల పల్లిలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఎలాంటి అనుమతులు లేకుండా కెమికల్ గోదాం ను నిర్వాహకులు నడుపుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ ఘటనపై ఆరా తీస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి





**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 03:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపు నిచ్చారు. పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఖగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడు తూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుగ్గా పని చేసి పార్టీని బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. తదనంతరం ఈజీఎస్ ద్వారా మంజూరైన అయిదు లక్షల నిధుల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ.. సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహిళా ఉపాద్యాయ దినోత్సవ వేడుకలు

**– మహిళలకు సావిత్రి బాయి పూలే ఆదర్శం**





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 03:** గొప్ప సంఘ సంస్కర్త, భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని గుండం పల్లి, పాత దాంరాజ్ పల్లి గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం రోజున ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ చదువుకు దూరమైనా ఎందరో బాలికలను అక్కున చేర్చుకొని విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని అన్నారు. మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. అనంతరం మహిళా ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు భవాని అరుణ్,శివప్రసాద్ మొహిజొద్దీన్, స్వర్ణలత,రాధ, అర్చన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమ్మె లో ఉంటే విద్యార్థులకు పాఠాలు బోధించే వారేవరూ ..?


**అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 03:** ఉపాధ్యాయులు సమ్మెలో ఉంటే పాఠాలు బోధించే వారు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎబివిపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల దేవేందర్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి కి వినతి పత్రాన్ని అందజేస్తున్న సందర్భంగా ఏబీవీపీ జిల్లా అధ్యక్షులు గజ్జల దేవేందర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ లో పని చేస్తున్న ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మెచేస్తున్నారన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో చదువులో వెనుకబడుతున్నారన్నారు. కెజీబీవి లలో విద్యార్థులకు బోర్డు ఎగ్జామ్స్ దగ్గర పడుతున్న సమయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. డీఈఓ ఎఈఓ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. బోర్డు ఎగ్జామ్స్ దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్స్ దగ్గరకు వస్తున్నాయనీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ దగ్గరకు వస్తున్నాయని కాని ఇప్పటి వరకు సెలబస్ పూర్తి కాలేదని అన్నారు. ప్రాక్టికల్స్ కూడా పూర్తి చేయక పోవడంతో వచ్చే పరీక్షలలో విద్యార్థులు ఎలా పరీక్షలు రాయాలో ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలో 400కు పైగా కస్తూర్బా హాస్టల్స్ ఉంటే అందులో లక్ష ఇరవై వేలకు పైగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థినిలు చదువుతున్నారని తెలిపారు. గురుకుల సంక్షేమ హాస్టల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయనీ, కనీసం హాస్టల్ లో స్కావెంజర్లు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. గురుకుల సంక్షేమ హాస్టలలో పిట్టలు రాలినట్టు 52 మంది విద్యార్థులు చనిపోతే ఇప్పటివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం దీనిపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల మరణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి నైతిక బాధ్యత వహించాలన్నారు. బాధిత తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోవు రోజులలో



ఎబివిపి ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మహిళా ఉపాధ్యాయులకు సముచిత స్థానం- ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 03:** తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని, జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో ఆయన హాజరయ్యారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళా లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,మండల విద్యాధికారి జయ రాములు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్,బీరం రాజశేఖర్ రెడ్డి,గంధం రాజశేఖర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,యుగేందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గోక లీలావతి ముగ్గుల పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 03:** గోక లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీల పోస్టర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గత పది సంవత్సరాలుగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. 2025 ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను మన నియోజకవర్గ పరిధిలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్న గోక లీలావతి ట్రస్టు చైర్మన్ గోక వినోద్ బాబు స్వప్న దంపతులను గోక లీలావతి ట్రస్టు అధ్యక్షులు గోక రామస్వామి లను అభినందించారు.



## మహిళా భవన్ ను ప్రారంభించిన పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణ వేణి క్రిష్ణ





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 03 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26 వ వార్డు శంభీపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనాన్ని ప్రారంభించిన పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణ వేణి క్రిష్ణ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే పుట్టిన రోజున ఈ భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, సీఈఓ మంజుల ఆర్.పిలు లక్ష్మి రాణి స్వరూప ఆది లక్ష్మి, ఉమా రాణి మల్లీశ్వరి గ్రామస్థులు పుష్పమ్మ, వరలక్ష్మి, స్రవంతి, లత, లావణ్య, దమయంతి, అనితా జ్యోతి మరియు మహిళామణులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవు

డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట జనవరి:03 :** శుక్రవారం నాడు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ చందు, జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న లలిత డెంటల్, బిట్లాస్ డెంటల్, మమత డెంటల్, పి ఆర్ కె డెంటల్, దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను పరిశీలించారు . పరిశీలన లో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలను వార్డు లను పేషెంట్ లకు అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి పరిశీలించారు. పేషెంట్ లకు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## భూ నిర్వాసితులకు త్వరగా డబ్బులు అందేలా చూడండి- చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 3:** ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో రైల్వే వంతెన నిర్మాణంలో భూ నిర్వాసితులకు త్వరగా డబ్బులు అందేలా చూడాలని, అలాగే సమస్యల పై కీసర ఆర్డీవో సైదులు తో చర్చించిన ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య మాట్లాడుతూ ఘట్ కేసర్ రైల్వే వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమూర్తి సహాయంతో కోర్టులో సబ్మిట్ చేసి త్వరగా డబ్బులు వచ్చేలా చూడాలని అదే విధంగా వంతెన నిర్మాణ సమస్యల పై కీసర ఆర్డీవో సైదులు తో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల్ యాదవ్, సీనియర్ న్యాయ మూర్తి కొమ్మిడి రాఘవ రెడ్డి, కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ, కడుపోల్లా మల్లేష్, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త సావిత్రి జ్యోతి బాయి పూలే ఆశయ సాధనకై పోరాడుదాం

మోకు దెబ్బ నాయకులు రమేష్ గౌడ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 03:** భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రి జ్యోతి బాయి పూలే ఆశయ సాధన కోసం పోరాడుదామని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి నిర్వహించారు. సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ దేశాభివృద్ధి జరగాలంటే అక్షరాస్యత తోనే సాధ్యమని అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత సావిత్రి బాయి పూలే అని అన్నారు. పెళ్ళికి ముందు నిరక్షరాస్యులైన సావిత్రి బాయి భర్త జ్యోతి బాపు లే తో కలిసి కులం మతం అనే తేడా లేకుండా అన్ని కులాల మహిళలకు విద్యా బోధన చేశారన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాల్ని మూఢ నమ్మకాల్ని ఎలా వ్యతిరేకించాలో మహిళల్ని చైతన్య పరిచిన ధీశాలి అన్నారు. సావిత్రి బాయి పూలే కృషి ఫలితంగా ప్రస్తుత సమాజంలో మహిళల అభ్యున్నతి అభివృద్ధి పొందిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. పూణే ప్రభుత్వం సావిత్రి బాయి పేరిట ఒక పోస్టల్ స్టాంప్, విశ్వ విద్యాలయానికి ఆమె పేరు పెట్టడం, ఆమె జన్మదినమైన జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సావిత్రి బాయి పూలే బాటలో ప్రతి ఒక్కరు నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ సొల్తీ సాంబయ్య గౌడ్ గండు రవి గౌడ్ సొల్తీ రవి గౌడ్ నీలారపు నరేందర్ సాంబరాతి మల్లేశం గుంటి ప్రకాష్,గడ్డం శ్రీనివాస్ సొల్తీ మధు గౌడ్ మనోహర్ గౌడ్ నాగరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 03 :** జమ్మికుంట పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించిన అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నిమ్నజాతి కులాల నుండి ఒక గొప్ప సంఘ కర్తగా అప్పటి పాలకులను ఎదిరించి దేశానికే వన్నె తెచ్చే విధంగా దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిన ఆ మహనీయుని రాలి చరిత్రను గుర్తించి రేపటి భవిష్యత్తులో మహిళలకు మార్గదర్శకంగా తన పోరాట పటిమను చూపే గొప్ప యోధురాలు అని అలాంటి మహోన్నతమైన చరిత కలిగిన మహనీయురాలి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందకరమైన విషయమని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ టి ఎస్ ఎఫ్ పక్షాన మరియు రాష్ట్ర మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్, విద్యార్థులు మౌనిక, శిరీష,స్వప్న,శ్వేత, అనిత, శృతి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మహాజన సామాజిక పరిషత్ సైన్య ఆవిర్భావం




రాష్ట్ర కమిటీ నియామకం,కార్యచరణ రూపకల్పన - రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 03:** హైదరాబాదులోని ఏఎస్ రావు నగర్ లైబ్రరీ హాల్లో జరిగిన మహాజన సామాజిక పరిషత్ ఎం ఎస్ పి సైన్యం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నూతన సైన్యాన్ని బహుజన సిద్ధాంత ధోరణిలో స్థాపించడం హర్షించదగ్గ విషయమని పలువురు వెల్లడించారు,
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కమల ఐలన్న మాట్లాడుతూ సమాజంలో కార్మికులు వెనుకబడిన తరగతులు బహుజన వర్గాలు ఏకం కావాలని రాజ్యాధికారం ద్వారానే బహుజనులకు ఆర్థిక సామాజిక న్యాయం జరుగుతుందని తెలియజేశారు .అనంతరం ఎంఎస్పి నూతన రాష్ట్ర కమిటి ని నియమించారు పలువురు నాయకులకు సముచిత స్థానం కల్పించి ఎంఎస్పి యొక్క కార్యాచరణ భవిష్యత్తు విషయాలు చర్చించడం రూపొందించడం జరిగింది, అనంతరం కామల్ల ఐలన్న రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సాయికుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ మధు రాష్ట్ర కోశాధికారి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి హరిచంద్ర వేముల కొండ సంపత్ పంకెళ్ల కుమార్ స్వామి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రచార కార్యదర్శ
హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింలు
జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి
వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్
కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పయ్యావుల శ్రీనివాస్
నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సిమోన్
నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నీల రామచంద్రం నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాసర శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు నియమితులయ్యారు బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జినుకుంట్ల రమేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జోగు శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు రాములు రమణ శంకర్రావు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివి

మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గొల్లురి అంజయ్య



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 03 :** సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మౌలాలి మీర్ పేట్ హెచ్ పీ కాలనీ ఫోర్త్ డివిజన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గొల్లురి అంజయ్య మాట్లడుతూ దేశానికి సమాజానికి వెనకబడిన వర్గాలకు మహిళలకు సావిత్రిబాయి పూలే ఎంతో సేవ చేశారని భారతదేశ మొట్ట మొదటి మహిళా గురువుగా సమాజ సేవకురాలు గా వెనుకబాటు ను మహిళల పట్ల అసమానతలను మార్చేందుకు ఎంతగానో కృషి చేశారని, అంతే కాకుండా పూణేలోని మహిళల కోసం ప్రత్యేకంగా తొలి పాఠశాల ఏర్పాటు చేశారని, కుల వ్యవస్థ మరియు స్త్రీ స్వాతంత్రం కోసం వారు ఎంతో పోరాడారని ఆనాటి సమాజంలో ఎన్నో అవమానాలు ఆటంకాలు ఎదురైనప్పటికీ ఆమె మహిళల కోసం అనేక పాఠశాల ఏర్పాటు చేస్తూ, పేద ప్రజల కోసం సామాజిక న్యాయం కోసం మానవత్వానికి ప్రతీక గా నిలిచారని ఆయన స్పష్టం చేశారు, చివరికి సావిత్రిబాయి పూలే 1897 వ సంవత్సరంలో ప్లేగు బాధితులను రక్షించే క్రమంలో మరణించారని ఆమె జీవితం మహిళలకు వెనుకబడిన వర్గాలకు సమాజంలో చాలా అవసరమని ఆదర్శమని వారు పేర్కొన్నారు

## సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివి

ముదిరాజ్ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు - ఇండ్ల సాయికుమార్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 03:** సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని మౌలాలి మీర్ పేట్ హెచ్ పీ కాలనీ ఫోర్త్ డివిజన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ మహాసభ జిహెచ్ఎంసి నాయకులు ఇండ్ల సాయికుమార్ మాట్లడుతూ దేశానికి సమాజానికి వెనకబడిన వర్గాలకు మహిళలకు సావిత్రిబాయి పూలే ఎంతో సేవ చేశారని పూలే భారతదేశ మొట్టమొదటి మహిళా గురువుగా సమాజ సేవకురాలు గా వెనుకబాటు ను మహిళల పట్ల అసమానతలను మార్చేందుకు ఎంతగానో కృషి చేశారని, అంతే కాకుండా పూణేలోని మహిళల కోసం ప్రత్యేకంగా తొలి పాఠశాల ఏర్పాటు చేశారని, కుల వ్యవస్థ మరియు స్త్రీ స్వాతంత్రం కోసం వారు పోరాడారని ఆనాటి సమాజంలో ఎన్నో అవమానాలు ఆటంకాలు ఎదురైనప్పటికీ ఆమె మహిళల కోసం అనేక పాఠశాలలు ఏర్పాటు చేస్తూ, పేద ప్రజల కోసం సామాజిక న్యాయం కోసం మానవత్వానికి ప్రతీక గా నిలిచారని ఆయన స్పష్టం చేశారు, చివరికి సావిత్రిబాయి పూలే 1897 సంవత్సరంలో ప్లేగు బాధితులను రక్షించే క్రమంలో మరణించారని ఆమె జీవితం మహిళలకు వెనుకబడిన వర్గాలకు సమాజంలో చాలా అవసరమని వారు పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన రాష్ట్ర ముఖ్య నాయకులు



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 03 :** హబ్సిగూడ సుప్రభాత్ హెూటల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రంలోని పలు జిల్లాల మరియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు, మరియు ముఖ్య నాయకులు అంతే కాకుండా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లం జ్యోతి ఆధ్వర్యంలో ఇతర మహిళా నాయకురాలు పాల్గొని రాష్ట్రంలో వర్గీకరణకు సంబంధించిన అంశాలు ఎమ్మార్పీఎస్ భవిష్యత్తు కార్యాచరణ వంటి పలు అంశాలపై చర్చించామని వారు తెలియజేశారు

## ఘనంగా సావిత్రి బాయి పూలే 194 జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 03:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెట్టి లింగం పాల్గొని..సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ఆమె మార్గం చూపారన్నారు.బహుజనుల కోసం ఆమె కృషి చేశారని ఆమె జయంతి సందర్భంగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం బర్ల సాయన్న యువజన కాంగ్రెస్ మండల విభాగ అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉందుల రమేష్, బుర్ర మహేందర్, సుంకే ప్రసాద్, బొడ్ల ఆనంద్ రాజగోపాల్, జాకీర్, సోమిరెడ్డి శివ, యల్లేష్, కొట్టాల రవి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం ప్రాథమి పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, జనవరి 03:** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త,మాతృమూర్తి సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల కోసం, ప్రత్యేకంగా మహిళల కోసం విద్యా వ్యాప్తి కోసం విశేషంగా కృషి చేసిందని అన్నారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని అందరూ చక్కని విద్య నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్ కుమార్, సారిక విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ఆఫీసర్ ను కలిసిన - జంగిటి నరేష్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 03:** ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హెచ్ బి కాలనీ ఫోర్త్ డివిజన్ వార్డ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి నవాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కాప్రా సర్కిల్ షణ్ముఖ వెలుగు ప్రతినిధి జంగిటి నరేష్ అనంతరం వార్డుకు సంబంధించిన పలు విషయాలు వివిధ సమస్యలపై చర్చించారు.

## విద్యార్థుల అల్పాహారానికి లయన్స్ క్లబ్ పదివేలు విరాళం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 03:** ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎల్లారెడ్డి పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు అధ్యక్షులు కోట సతీశ్ లు పదివేల రూపాయల విరాళం అందించారు. జూనియర్ కళాశాల పిల్లలకు ప్రతిరోజు సాయంత్రం స్టడీ అవర్ లో అల్పాహారం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసర వేణి పరుశరాములు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు వాసర వేణి పరశురాములు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఎన్నో ఆటుపోట్లను ఎన్నో అవమానాలను ఎదుర్కొని సమాజం కోసం పాటుపడిందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే కృషి చేసిందని అన్నారు. నేటి బాలికలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం, దేశం కోసం పాటుపడాలని అన్నారు. సావిత్రిబాయి పూలే దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడిపి నేటి సమాజానికి దిక్సూచిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్ ,గీత, ప్రవళిక, గౌతమి, సాగర్, విమల్ కుమార్, తాజుద్దీన్, షహీనా సుల్తానా అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు

## సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన భీమారం విద్యార్థి బండ పల్లి అభిషేక్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 03:** సీఎం కప్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో 400 మీటర్ల పరుగు పందెం జూనియర్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపించి బండపల్లి అభిషేక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ తెలియజేశారు హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారని వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ తెలిపారు ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహేబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్టేరు రాణీ నవ్య గ్రామ ప్రజలు నాయకులు తదితరులు బండ పల్లి అభిషేక్ ను అభినందించారు

## పెండింగ్ డి.ఎ లను ప్రకటించండి

-రావికంటి పవన్ కుమార్ గంగుల రణధీర్

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 03 :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి.ఎ లను వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ మరియు స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ గంగుల రణధీర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2025 జనవరి వరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు డి.ఏ లను బాకీ పడిందని, వీటిని తక్షణం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని టిఆర్టిఎఫ్ నాయకులు కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తయినా కూడా ఇంత వరకు డి.ఎ ల ప్రకటనపై మౌనం వహించడం సరికాదని, రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధ్యాయులు పెండింగ్ డి.ఏ ల కోసం ఎదురుచూస్తున్నారని పవన్ కుమార్ రణధీర్ లు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా వెంటనే పెండింగ్ డీ.ఏ లను మంజూరు చేయాలని టిఆర్టిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజయానందరావు, తూడూరి సతీష్ గౌడ్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, సిరాజ్, సమియొద్దీన్, జి భూమేశ్వర్ పాల్గొన్నారు.

రావికంటి పవన్ కుమార్ & గంగుల రణధీర్ అసోసియేట్ ప్రెసిడెంట్ & అడిషనల్ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్

## ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 03 :** రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఎస్బిఐ కంట్రీ హెడ్ క్లబ్ నెంబర్ గుగ్గిళ్ళ రమేష్ కల్వకోట నూతన సంవత్సర క్యాలెండర్ ను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పేద ప్రజలకు చాలా అద్భుతంగా సేవలందిస్తున్నాయని కొనియాడారు ఇలాగే ప్రజలకు మీ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,రుద్రంగి మార్కు ఫెడ్ చైర్మన్ చెలకల తిరుపతి, మేడిపల్లి మాజీ ఎంపీపీ మకిలీ ఇజ్రాయిల్, యువ నాయకుడు గుగ్గిళ్ల రమేష్,రుద్రంగి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, వల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ వెల్మ నవీన్ రెడ్డి, బండారి నరేష్, తదితరులు పాల్గొన్నారు

## మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినీల పరిష్కారం కోసం విపక్ష పార్టీలు సన్నద్ధం కావాలి

300 మంది విద్యార్థినిల వీడియోలు ఎక్కడ దాచి పెట్టారు

విద్యార్థినీల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న... చామకూర మల్లారెడ్డి.

సీఎం సార్ కాలేజీ సీజ్ చేస్తారా... లేదా

విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన..









**షణ్ముఖ వెలుగు చందా నగర్ ప్రతినిధి జనవరి 03:** విద్యార్థుల మాన ప్రాణాలతో చెలగాటమాడుతున్న చామకూర మల్లారెడ్డి ఇంజనీర్ కాలేజీ తో పాటు ఇతర కాలేజీలు, హాస్పిటల్స్ అమాయక ప్రజలను నిలువు దోపిడికి గురి చేస్తున్నా విపక్ష పార్టీల నేతలు నేటి వరకు నోరు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని విద్యార్థినీల తల్లిదండ్రులు కంటనీరు పెడుతున్నారు, ఎప్పుడు ఏదో కాలేజీలో చూస్తే విద్యార్థుల సమస్యలే ఎదురవుతున్నాయని ఇలాంటి కాలేజీలలో మహిళా విద్యార్థిని లకు రక్షణ కరువైందని చెప్పవచ్చు, అక్కడ పనిచేసే సెక్యూరిటీ గార్డు లే కాకుండా, వంట పని వారు, ఎం ఆర్ జి చానల్స్ సిబ్బంది విద్యార్థినీల సమస్యలతో ఆటలాడుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ఛానల్ లో పనిచేసే ప్రిన్సిపాల్, స్టాఫ్ రిపోర్టర్లు తొలగించి కాలేజీ తోపాటు ఎమ్మార్జీ ఛానల్ ను సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటివరకు సీఎంఆర్ కాలేజ్ యజమాని చామకూర మల్లారెడ్డి పాలు అమ్మినా, పూలు అమ్మినా, బోర్ బండి నడిపిన, 100 ఎకరాల భూ స్వామిని, కూరగాయ తోటలు వేశాను, ఇలాంటి డైలాగులు ఎక్కడ చెప్పాలో కాలేజీ యజమానికి తెలియదా... తెలంగాణ 33 జిల్లాలలో పొట్ల పంటలు సాగు చేసే రైతన్నలు ఉండగా నీ పాలు పూలు బోర్ బండి ఎవడికి కావాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, వేదికల పైన ఎక్కినప్పుడు పాలమ్మిన పూల అమ్మినా అనే మాటలు తప్ప 13 కాలేజీలలో ఉన్న సమస్యలను నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేని చామకూర మల్లారెడ్డి ఇంజనీర్ కళాశాలలను రద్దుచేసి అందులో చదువుతున్న విద్యార్థినులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి కే ఉంది, ఇంత జరుగుతున్నా సీఎం నోరు ఎందుకు విప్పడం లేదు అనే ప్రశ్న తలెత్తుతుంది, ఒకప్పుడు వేదిక పైన సీఎం రేవంత్ రెడ్డిని నోటితో అనరాన్ని దుర్భాషలాడిన మాటలు మర్చిపోయారేమో... లేక చామకూర మల్లారెడ్డి పైన కనికరం వచ్చిందేమో, అనే ప్రశ్నలు తలెత్తాయి, అయ్యా బిజెపి నేతలు, మీరైనా చర్యలు తీసుకోరా.. సెంట్రల్ గవర్నమెంట్ నుండి ప్రధానమంత్రి మోడీజీ విద్యార్థినిల పైన ఉన్న గౌరవాన్ని గుర్తించి తక్షణమే ఎమ్మార్జీ చానల్ తో పాటు. సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలను రద్దుచేసి విద్యార్థినీ లకు న్యాయం చేయాలని దేశ ప్రధానిని వేడుకుంటున్నారు, ముఖ్యంగా పాలు పూలకు అలవాటు పడిన మాజీ మంత్రి మల్లారెడ్డి అదే పని చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం ఆయనకు వసతులు కల్పించాలని కలలు కంటున్నట్లు ఉంది, రేక్కాడితే డొక్కాడని అన్నదాతలు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏదైనా ఉద్యోగాలు దొరుకుతాయోనని పండించిన పంటలు మార్కెట్లలో విక్రయించి లక్షల్లో చామకూర మల్లారెడ్డి కాలేజీలో చెల్లించిన మల్లారెడ్డికి విద్యార్థుల పైన చీమకుట్టినట్లయినా చింత లేదు, ఇలాంటి సంఘట జరిగినప్పుడు మల్లారెడ్డి ఎక్కడ దాక్కుంటాడో తెలియకుండా పోయింది, ఈ కళాశాలలో పనిచేసే ప్రిన్సిపల్స్, అకౌంటెంట్ల బాగోతం బట్టబయలు చేస్తే చామకూర మల్లారెడ్డి ఎక్కడ ఉన్నాడో ఈజీగా దొరకవచ్చని భావిస్తున్నారు, ముఖ్యంగా 300 మంది విద్యార్థుల ఫోటోలు వీడియోలు తీసిన వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది, చామకూర మల్లారెడ్డి ఏం సమాధానం చెబుతాడో...? ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదు, తక్షణమే సిపిఐ,సిపిఎం, మహిళా సంఘాలు, బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సంఘటితమై ఇంజనీరింగ్ కాలేజీల పైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం చాలా ఉంది,

( రేపటి సంచికలో రెండవ భాగం.. దేకో చామకూర మల్లారెడ్డి)

## మెట్ పల్లి డిపోలో జాతీయ భద్రతా మాసోత్సవాలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 03:** మెట్ పల్లి డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు-2025 కార్యక్రమం ను మెట్ పల్లి డిపో మేనేజర్ టి. దేవరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల డిటిఓ శ్రీనివాస్ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ లు హాజరయ్యారు .జగిత్యాల డిటిఓ శ్రీనివాస్ మెట్ పల్లి డిపో లో జాతీయ భద్రతా మాసోత్సవాలు-2025 కార్యక్రమం లో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డ్రైవర్ కండక్టర్ లకు ప్రగతి చక్రం అవార్డు లు డిటిఓ శ్రీనివాస్ అందజేశారు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో మెకానిక్ సూపర్వైజర్ ఐ ఆర్ కె రెడ్డి,ఆఫీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ బి.నాగన్న శేఖర్ బి.నగేష్, డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో అక్రమంగా రవాణా చేస్తున్న మొరం ఇసుక ట్రాక్టర్లు పట్టివేత







**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 03:** మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తుండగా, అక్రమంగా తరలిస్తున్న రెండు మొరం ట్రాక్టర్లు, ఒక ఇసుక టిప్పర్ లను పరిశీలించగా ఎటువంటి అనుమతులు లేవని తేలడంతో మొరం ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నారు. అనంతరం వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేశారు. తదుపరి చర్యల నిమిత్తం వాటిని తహశీల్దార్ కు అప్పగిస్తామన్నారు ఆత్మ నగర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలించడానికి వినియోగిస్తున్న జేసీబీ ని పట్టుకోవడం జరిగింది. దాని యజమాని పై కేసు నమోదు చేసి..వాహనాన్ని కోర్టుకు అప్పగిస్తామన్నారు వాగులు, గుట్టల నుంచి అనుమతులు తీసుకొని మాత్రమే మొరం, ఇసుకను తరలించాలని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు



# ధిమాకున్నోడు చేయాలే..

## ఆసక్తికరంగా సత్యరాజ్ త్రిబాణధారి బార్బరిక్ టీజర్

బాహుబలి ఫేం సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్ మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన టైటిల్ గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు సత్యరాజ్ పోషిస్తున్న డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్ర లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ లాంచ్ చేశారు మేకర్స్. స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయంటూ మొదలైంది టీజర్. గిది నువ్వో నేనో చేసే పని కాదు.. ధిమాకున్నోడు చేయాలే. ఒకడు తాచుపాము తోకను తొక్కాడు. ఆ పాము తొక్కినవాడిని కాటేయబోతుంది. మరి తొక్కించిన వాడి సంగతేంటి..? అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సత్యరాజ్ బార్బరిక్ పాత్రలో జీవించేశాడని టీజర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని టాలీవుడ్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా నిర్మిస్తున్నారు. పోషిస్తున్నారు. ఈ సినిమా భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా వస్తోంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తోపాటు మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్ర ఇంట్రడక్షన్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది.

# పుష్పకు బెయిల్..



అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు తీర్పు వెలువరించింది. గతంలో ఇరువైపుల వాదనలు ముగియగా.. న్యాయస్థానం తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ కేసులో అల్లు అర్జున్ కి పూర్తి ఊరటను ఇస్తూ.. రెగ్యులర్ నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ న్యాయవాది వాదనలను విన్న న్యాయస్థానం.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్‌పై %దీమీ% యాక్ట్ 105 వర్తించదని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ కారణం కాదని వాదించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి, అల్లు అర్జున్ వచ్చిన ప్రాంతానికి 30 మీటర్ల దూరం ఉందని కోర్టుకు వివరించారు న్యాయవాది. అయితే, అల్లు అర్జున్ రావడం వలనే తోపులాట జరిగి, తొక్కిసలాట జరిగిందని పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. అల్లు అర్జున్ రాకపోతే ఈ సంఘటన జరిగి ఉండేది కాదన్నారు పీపీ. అల్లు అర్జున్ పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసు విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పీపీ వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు ధర్మాసనం.. అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. రూ. 50 వేలు, రెండు పూచికత్తులపై ఈ బెయిల్ మంజూరు చేసింది. కాగా, ప్రస్తుత అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు.

## నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ ఎఫెక్ట్..

# ఏంటీ చిరంజీవి విశ్వంభర టీం మారిందా?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. గతేడాది విడుదల చేసిన టీజర్‌పై నెగెటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో విశ్వంభర టీం ఒరిజినల్ సీజీ టీంను మార్చేసిందట. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చేస్తుండగా మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. మరి ఇదే నిజమైతే విశ్వంభర ట్రైలర్‌ను ఎలా కట్ చేయబోతున్నారన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారనుండడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించగా.. పలు కారణాల వల్ల వాయిదా పడ్డది. కొత్త డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచడమే కాకుండా సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభర వీఎఫ్ఎక్స్ పార్ట్ ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.



# కోనసీమ అందాల మధ్య..

## బెల్లంకొండ భైరవం నుంచి ఓ వెన్నెల లిరికల్

బెల్లంకొండ శ్రీనివాస్ అదితీశంకర్ కాంబోలో వస్తోన్న చిత్రం భైరవం ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో నారా రోహిత్ , మంచు మనోజ్ ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఓ వెన్నెల సాంగ్ అప్‌డేట్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా న్యాచురల్ స్టార్ నాని భైరవం నుంచి అందమైన ఓ వెన్నెల ట్రాక్‌ను విడుదల చేశారు. ఈ పాట గుండెలోన చప్పుడే లవ్వు గంట కొట్టెరో.. నేలపైన అడుగులే కొత్త స్టెప్పులేసెరో అంటూ కోనసీమ అందాల మధ్య సాగుతూ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందని హింట్ ఇచ్చేస్తుంది. తిరుపతి జావన రాసిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి, యామిని ఘంటసాల పాడారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఒక పక్క కోనసీమ అందాలు.. ఇంకో పక్క క్యూట్ లవ్ ట్రాక్ మూవీ లవర్స్‌ని ఆకట్టుకుంటున్నాయి. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు పోస్టర్లు క్లారిటీ ఇచ్చేశాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com